



క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 5-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# పండుగలను కలిసిమెలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

### - రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్

గండిపేట(క్రైం మిర్రర్): ప్రజలంతా కలిసిమెలిసి శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకోవాలని రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. అత్తాపూర్ పోలీసులు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును సోమవారం ఏసీపీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్‌రావుతో కలిసి పరిశీలించారు. సిబ్బంది మోహరించి వాహనాల తనిఖీలు, భద్రతా నియమాల అమలును సమీక్షిస్తారన్నారు. పండుగ సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు కట్టుదిట్టమైన నిఘా ఉంచడం, ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను నివారించడం, ప్రజల భద్రతను నిర్ధారించడంపై ప్రత్యేక నిఘా పెడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.



## చిత్రపురి కాలనీలో ఘనంగా దర్శక రత్న డాక్టర్ దాసరి నారాయణరావు జయంతి వేడుకలు

గండిపేట(క్రైం మిర్రర్): చిత్రపురి కాలనీలో దర్శకరత్న డాక్టర్ దాసరి నారాయణరావు జయంతి కార్యక్రమాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. చిత్రపురి కాలనీలోని దాసరి నారాయణరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సినీపరిశ్రమకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిత్రపురి కాలనీ మాజీ అధ్యక్షుడు వల్లభనేని అనిల్‌కుమార్, మాజీ సెక్రటరీ పిఎస్ఎన్ దొరై, మాజీ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.


# ధాన్యం కొనుగోలు కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు కొనుగోలు కేంద్రాలను నిరంతరం సందర్శిస్తూ సమగ్ర పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు.



## భాషిత జూనియర్ కాలేజ్ అక్రమ కార్యకలాపాలపై అధికారులకు ఎన్ ఎస్ యు ఐ గట్టి హెచ్చరిక




# భాషిత జూనియర్ కాలేజ్ అక్రమ కార్యకలాపాలపై అధికారులకు ఎన్ ఎస్ యు ఐ గట్టి హెచ్చరిక

**కూకట్ పల్లి, మే 04 (క్రైమ్ మిర్రర్) :** భాషిత జూనియర్ కాలేజ్ అక్రమంగా క్యాంపస్ నిర్వహిస్తూ, వందలాది మంది విద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలోకి నెడుతున్న విషయంపై జిల్లా పరిపాలన నిర్లక్ష్యాన్ని తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్ తీవ్రంగా ఖండించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు మరోసారి ఫిర్యాదు సమర్పించిన ఆయన, అక్రమంగా నడుస్తున్న క్యాంపస్‌ను వెంటనే సీజ్ చేసి, కాలేజ్ యాజమాన్యంపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఇంటర్మీడియట్ విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా కలెక్టర్, జిల్లా అగ్నిమాపక శాఖాధికారి, ఇతర సంబంధిత విభాగాలకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకెన్ని ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకుంటారు? ఏదైనా ప్రమాదం జరిగాకే అధికారులు మేల్కొంటారా? అని



గొల్ల జాన్ ప్రశ్నించారు. కాలేజ్ యాజమాన్యం ఫైర్ సేఫ్టీ నిబంధనలు, అవసరమైన అనుమతులు సహా అనేక నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నప్పటికీ, రాజకీయ పరిరక్షణతో, పరిపాలనా నిర్లక్ష్యంతో కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. పరిపాలనా వ్యవస్థ పూర్తిగా విఫలమైందని ఆయన హెచ్చరించారు.

ఈ తీవ్రమైన సమస్యను అధికారులు నిర్లక్ష్యం చేస్తే ఎన్ ఎస్ యు ఐ మౌనంగా ఉండదని, విద్యార్థుల భద్రత కోసం రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తాం అని



NATIONAL STUDENTS UNION OF INDIA
TELANGANA STATE

GOLLA JOHN

Date : 30/04/2025

[illegible]

అన్నారు. అక్రమ క్యాంపస్‌పై వెంటనే తనిఖీలు చేసి మూసివేయాలి, కాలేజ్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి, చర్యలు తీసుకోని బాధ్య అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే ఎన్ ఎస్ యు ఐ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని గొల్ల జాన్ స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 04:** సోమవారం హైదరాబాద్ నుంచి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్ మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, అకాల వర్షాల ప్రభావం నేపథ్యంలో వరి ధాన్యం కొనుగోలు అంశంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ... అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యం వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేసి, రైతుల ఖాతాల్లో సకాలంలో చెల్లింపులు జమయ్యేలా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు ప్రక్రియను ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అనంతరం సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అధికారులు కొనుగోలు కేంద్రాలను తరచూ సందర్శించి పరిస్థితులను సమీక్షిస్తూ నివేదికలు సమర్పించాలని తెలిపారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేసి, వారికి సకాలంలో చెల్లింపులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో తగిన సదుపాయాలు కల్పించి, ధాన్యం రక్షణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, శాఖల మధ్య సమన్వయం పెంచి పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సరైన ప్రణాళికతో కొనుగోలు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, డి.ఆర్.డి.ఓ, డి.సి.ఓ మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి : ఎమ్మెల్సీ సత్యం

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** ప్రజలు ఆధ్యాత్మిక అలవాట్లు అలవర్చుకోవడం మూలంగా పల్లెల్లో ప్రశాంత వాతావరణ నెలకొని సుఖసంతోషాలతో మెలుగుతారని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆశాభావం వ్యక్తం చేశారు .సోమవారం మండలంలోని కిష్టాపురం గ్రామంలో బొడ్రాయి మహోత్సవం ఇప్పర్తి లో రేణుక ఎల్లమ్మ నూతన దేవాలయ ఉత్సవాలు ఊకోండి గ్రామంలో గంగా దేవుని ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు గ్రామాల్లో సుఖసంతోషాలు ప్రేమానురాగాలు పెంపొందించడంలో పండగలు తోడ్పాటు అందిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు .కుటుంబ వ్యవస్థ బంధుత్వాలు బలపడేందుకు ఉత్సవాలు ఉపయోగపడతాయని ,గ్రామ ప్రజలు,ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఈనెల 10 న మోదీ సభకు పెద్ద ఎత్తున తరలాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మునుగోడు మండల కేంద్రంలో సత్య ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో మండల కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈనెల 10వ తారీఖున హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే ప్రధాని సభను విజయవంతం చేయాలని ,కార్యకర్తలు ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు.. పశ్చిమబెంగాల్ అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో బిజెపి అధికారంలోకి రావడంతో అంబేద్కర్ చౌరస్తాలో సంబరాలు జరుపుకున్నారు.





## భావితరాలకు సారవంతమైన నేలను అందించాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పులిపలుపుల,కొరటికల్ రైతు వేదికల్లో రైతు వారోత్సవాలు నిర్వహించారు..భూసార పరీక్షలు చేయించి,దానికి అణుగుణంగా ఎరువులు వాడి రసాయన ఎరువుల ఖర్చులు తగ్గించి నాణ్యమయిన ఉత్పత్తులు సాధించాలన్నారు..రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకొని జాగ్రతలు తీసుకోవాలి అని సూచించారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ దోటీ నారాయణ. వ్యవసాయ అధికారులు,వివిధ గ్రామాల సర్పంచులు,రైతులు పాల్గొన్నారు..

## ఒక్క గాలివానకు మామిడి కౌలు రైతు కుదేలు

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయ పాలెం మండల వ్యాప్తంగా అకాల వర్షానికి ఎండ వేడికి అల్లాడుతున్న జనానికి ఉపశమనం లభిస్తుంది అనుకుంటే తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో అకాల గాలి బీభత్సం వాన మామిడి రైతును తీవ్రంగా దెబ్బతీసింది. షేక్ చాంద్ పాషా అనే కౌలు రైతు 8ఎకరాల్లో



మామిడి తోటలో 80శాతం మామిడి కాయలు నేలరాలి పగిలిపోయాయి. సుమారు రూ. 6లక్షల నష్టం వాటిల్లగా, ఏడాదికి రూ. 8లక్షల కౌలు కడుతున్న రైతు మామిడికాయలు కోసే కూలీలు దొరక్క అకస్మాత్తుగా గాలి వాన రావటం వలన మామిడికాయలు నేలరాలి పగిలిపోయినవి కూలీల ఖర్చులు కూడా రాని పరిస్థితిలోకి చేరాడు. ప్రభుత్వం వెంటనే స్పందించి మామిడి తోట కౌలు రైతులను ఆదుకోవాలని బాధితుడు గ్రామస్థులు కోరుతున్నారు.

## తిరుమలాపూర్‌లో లబ్ధిదారులకు పౌష్టికాహారం పంపిణీ.!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్)** గొల్లపల్లి మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో గర్భవతులు, బాలింతలు మరియు చిన్న పిల్లలకు టేక్ హోమ్ రేషన్



(౧ఎ=) పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పౌష్టికాహార ప్యాకెట్లను పంపిణీ చేశారు.?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గర్భవతులు మరియు బాలింతలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని, ప్రభుత్వం అందిస్తున్న ఈ పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా చిన్న పిల్లల్లో పోషకాహార లోపం తలెత్తకుండా అంగన్వాడీ టీచర్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్, ఆయా రాజమ్మ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా అందుతున్న సేవలను సక్రమంగా లబ్ధిదారులకు చేరవేయడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

## భక్తి చాటిన పెంటా గౌడ్.. హనుమాన్ ఆలయానికి విరాళం, అన్నదానం నిర్వహణ

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 4:** నర్సాపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి గోవిందరాజుపల్లి గ్రామానికి చెందిన పెంటా గౌడ్ రూ. 5,000 నగదు



విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. పెంటా గౌడ్ సేవలను గ్రామస్తులు అభినందిస్తూ, ఇలాంటి దాతృత్వ కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలవాలని కోరుకున్నారు.





# జిల్లాలో కొనసాగుతున్న భూపంపి నిషేధం ఎత్తివేసి ప్రభుత్వ భూములను భూమిలేని పేదలకు పంచాలి

### - తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా

**ఆలేరు, మే 04(క్రైమ్ మిర్రర్):** జిల్లాలో ఐదు మండలాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి జిల్లావ్యాప్తంగా పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాదారు పాసుబుక్కులు ఇచ్చి , మిగులు భూములను భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామ పరిధిలోని కే.బి.ఆర్ ఫంక్షణాల్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల 11వ మహాసభ బొమ్మకంటి లక్ష్మీనారాయణ, కేతావత్ లక్ష్మి అధ్యక్షతన జరగగా ఈ మహాసభకు ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ రోజురోజుకు గ్రామాలలో ఫామ్ హౌస్ ల పేరుతో, తోటల పేరుతో మళ్లీ కొంతమంది దగ్గరికి వందలాది ఎకరాల భూమి పోగవుతుందని విమర్శించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో పంటలు పండే భూములను కూడా పడవ పెట్టి ఆహార కొరతను కూడా సృష్టిస్తున్నారని విమర్శించారు. నాడు సాయిధ రైతాంగ పోరాటంలో దున్నేవాడికి భూమి కావాలనే నినాదంతో భూస్వాముల భూములు గుంజి పేదలకు పంచారని తెలిపారు. ఇంకా జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములను, వివిధ పేర్లతో వందల ఎకరాల భూములను పోగు చేసుకుంటున్నా వారి వద్ద నుండి గుంజి రానున్న కాలంలో పేదలకు పంచుతామని తెలిపారు. పాలకులు మారుతున్న పేదల బతుకులు మారడం లేదని గత 20 సంవత్సరాలుగా కనీస వేతనాల చట్టం అమలు చేయకుండా కూలీల పొట్టలు కొడుతున్నారని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలీ 800 వందల రూపాయలకు ఇచ్చే విధంగా చట్టం చేయాలని సూచించారు. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ పెరిగి కూలీలకు పని దొరకడం లేదని ఉపాధి హామీ 200 రోజుల పని దినాలు కల్పించాలి, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి మాట్లాడుతూ ఈనెల 18, 19 తేదీలలో రామన్నపేట మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కూలీల, ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక సంఘం వ్యవసాయ కార్మిక సంఘం అని తెలిపారు. రెండు రోజులపాటు నిర్వహించే జిల్లా మహాసభలలో జిల్లా వ్యాప్తంగా ఉన్న భూమి, కూలీ, ఉపాధి, సంక్షేమం, వివక్షతలాంటి సమస్యలపై చర్చించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని ఈ మహాసభలకు ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ మహాసభలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి పౌలు పాల్గొని మాట్లాడిన అనంతరం 17 మందితో నూతన మండల కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొమ్మకంటి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా జూకంటి పౌలు ఉపాధ్యక్షులుగా కేతావత్ లక్ష్మి, పుట్టల రత్నం, చెక్కిళ ఉపెంద్ర, సహాయ కార్యదర్శిగా సైదాపురం నరసయ్య, ఎలగందుల రాములు, గ్యార అండాలు, ఈరసరపు ఆంజనేయులు మిగతా వారిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో గ్యార భాస్కర్, కోళ్ల సదానందం, శ్రీనివాస్, చెక్కిళ్ళ అంజమ్మ, గౌరమ్మ, కలమ్మ, లక్ష్మయ్య, ఉప్పలయ్య, సుధాకర్, రత్నం, యాదగిరి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నామ క్రిష్ణయ్య జన్మదిన వేడుకలు






## తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం విజయవంతం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** మధుకాన్ షుగర్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నామ క్రిష్ణయ్య జన్మదిన వేడుకలను సోమవారం స్థానిక పరిశ్రమ ఆవరణలో ఉద్యోగులు కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా తలసీమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రతి ఏడాది సంస్థ ఎండి శ్రీ నామ క్రిష్ణయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని తలసీమియా బాధితులకు సేవలు అందించ డం తమకు ఎంతో ఆనందంగా ఉందని కార్మికులు తెలిపారు. ఖమ్మంలో అన్న క్యాంటీన్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సంస్థ ఏవిపీ వై. కోటయ్య, సీనియర్ జనరల్ మేనేజర్ చౌదరి, కేన్ డీజీఎం అప్పారావు, ఏజిఎం, హెచ్‌ఆర్ నరేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం, మే 04(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో రైతు వేదికలో ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై లబ్ధిదారులు సికిలమెట్ల లక్ష్మీ ప్రసన్న, బచ్చనబోని సృజన, బాకారం మమత, భూపని కావేరి, చిలువేరు ఉమామహేశ్వరి, కట్ల ఉషశ్రీ, కుర్మతి వసంత, నాతి సాయి గీత, రాచకొండ అశ్విని, రాసాల స్రవంతి, ఇష్టం సుప్రియ, చిలువేరు ప్రసన్న, మెగావత్ హరిత లకు సర్పంచ్, ఎమ్మార్వో,వార్డ్ సభ్యుల చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి చెక్కులు వచ్చినందుకు మాకు ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సురపెల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, కట్ల వనజ భాస్కరాచారి, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, ఆర్ ఐ జుబేర్, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 04: సదాశివపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి సంగారెడ్డి ప్రత్యేక పోక్సో కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. ప్రత్యేక పోక్సో న్యాయమూర్తి ఆర్. శ్రీలేఖ నిందితుడు మేథారి శాంసన్‌ను దోషిగా తేల్చి ఈ శిక్షను ఖరారు చేశారు. ఈ కేసులో క్రైమ్ నం.45/2023 కింద ఐపీసీ సెక్షన్ 366, 376(2)తో పాటు పోక్సో చట్టం సెక్షన్ 3 మరియు 4 ప్రకారం కేసు నమోదు చేయగా, విచారణ అనంతరం కోర్టు నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.8,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో మరో 5 నెలల సాధారణ కారాగార శిక్ష అనుభవించాల్సి ఉంటుంది.నిందితుడు శాంసన్, వృత్తి ఎలక్ట్రిషియన్, కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా రాజగిరా గ్రామానికి చెందినవాడిగా పోలీసులు తెలిపారు. ఈ కేసును సమర్థవంతంగా నడిపించిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి. సూర్యరెడ్డి, దర్యాప్తు అధికారి కె. నవీన్ కుమార్, ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ డి. వెంకటేష్, సదాశివపేట పోలీస్ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులు శంకర్, సత్యనారాయణ లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు.





## ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** చలివేంద్రం ప్రారంభం అనేది సేవాభావాన్ని ప్రతిబింబించే గొప్ప కార్యక్రమం అని డీసీసీ అధ్యక్షులు చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి అన్నారు. వేసవికాలంలో దాహంతో బాధపడుతున్న ప్రజలకు చల్లని త్రాగునీరు అందించడం నిజమైన మానవత్వానికి ఉదాహరణ అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ మెయిన్ రోడు వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దంగుల తిరుపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డీసీసీ అధ్యక్షులు చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి, ఓబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్, టీపీసీసీ రాష్ట్ర లేబర్ సెల్ ఉపాధ్యక్షులు శ్రామిక శక్తి అవార్డు గ్రహీత నల్ల సంజీవ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ రఘునందన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, నాయకులు ప్రభాకర్ రెడ్డి, వీరేందర్ గౌడ్ మరియు ఇతర నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: ఈ వేడి కాలంలో ప్రజలకు చల్లని త్రాగునీరు అందించడం ఒక గొప్ప సేవ.నీరు జీవం' అని మనం చెప్పుకుంటాం.ఆ జీవాన్ని కాపాడటానికి మనం చేస్తున్న ఈ చిన్న ప్రయత్నం ఎంతో విలువైనదని అన్నారు..ఈ చలివేంద్రం ద్వారా ప్రతి ఒక్కరికీ ఉచితంగా శుద్ధమైన నీరు అందించడం ద్వారా సమాజానికి సేవ చేయడం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు..ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ అధ్యక్షులు మోహనరెడ్డి, నాయకులు రాంచందర్ యాదవ్, ఇలియాస్ షరీఫ్, రాంప్రభు, రాంచందర్ గౌడ్, రవి కుమార్, వెంకట్ రెడ్డి, కట్ల శేఖర్ రెడ్డి, వెంకన్న, శ్రీహరి గౌడ్, కృష్ణ, నరేందర్ ముదిరాజ్, శేఖర్, బ్లాక్ అధ్యక్షులు శ్రీదేవి, సంగీత గౌడ్, శాంత తదితరులు పాల్గొన్నారు..

# మంథని నియోజకవర్గంలో అభివృద్ధి జోరు

**- గ్రామీణ మౌలిక వసతులకు కొత్త ఊపు**

**- సూరారం గ్రామానికి ప్రత్యేక ప్రాధాన్యం...నిధుల వెల్లువ**

**- మంత్రి శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు : చల్ల రమేష్ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి**
మంథని శాసనసభ నియోజకవర్గ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం రూ. 15 కోట్ల అంచనా వ్యయంతో సుమారు 300 మౌలిక సదుపాయాల పనులకు పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయి. ఈ పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, తాగునీటి సదుపాయాలు మెరుగుపడనున్నాయి.

**సూరారం గ్రామానికి రూ. 10 లక్షల నిధులు విడుదల**

మహాదేవపూర్ మండలం సూరారం గ్రామ అభివృద్ధికి ప్రత్యేకంగా రూ. 10 లక్షల నిధులు విడుదల చేయడం జరిగింది. ఈ నిధులతో గ్రామంలో ప్రాధాన్యమైన మౌలిక వసతుల పనులు చేపట్టనున్నారు. స్థానిక ప్రజలు ఈ నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు : చల్ల రమేష్ రెడ్డి**

ఈ అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషించిన మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ సూరారం గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధి అభినందనీయం అని ఆయన పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**అన్నదాతల ఆవేదన.. పడికాపులు కాస్తున్న రైతన్నలు**

**మర్రిగూడలో అస్తవ్యస్తంగా ధాన్యం సేకరణ**

**ప్రభుత్వంపై ధ్వజమెత్తిన సర్పంచ్ వల్లంల**



**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ప్రస్తుతం రైతుల పాలిట శాపంగా మారాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాతలను నట్టేట ముంచుతోందని, యరుగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్, ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా యరుగండ్లపల్లి కొనుగోలు కేంద్రంలో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులపై ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ తీరును ఎండగట్టారు. వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభమై నేటికి, 16 రోజులు గడుస్తున్నప్పటికీ, అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల, కొనుగోలు ప్రక్రియ అడుగు ముందుకు పడటంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 160 మంది రైతులు తమ రక్తాన్ని చెమటగా మార్చి, పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రంలోనే నీలుగుతున్నారని, తిండి తిప్పలు మాని 16 రోజులుగా ధాన్యం కుప్పల వద్దే పడిగాపులు కాస్తున్న, పరిస్థితి హృదయవిదారకంగా ఉందని పేర్కొన్నారు. గత 16 రోజుల్లో కేవలం పదిమంది రైతులకు సంబంధించిన ధాన్యాన్ని మాత్రమే సేకరించారని, ఇప్పటి వరకు కేవలం రెండు లారీల లోడ్ మాత్రమే ఇక్కడి నుండి తరలించడం చూస్తుంటే, ప్రభుత్వానికి రైతులపై ఉన్న ప్రేమ ఎంతో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. లారీల కొరత కారణంగా ధాన్యం సేకరణ నిలిచిపోవడంపై



ఆయన మండిపడుతూ, ప్రభుత్వం కనీస ముందస్తు ప్రణాళిక లేకుండా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని విమర్శించారు. ఆకాశం మేఘాలు కమ్మి వర్షం వచ్చే సూచనలు కనిపిస్తుండటంతో, రైతులు బెంబేలెత్తిపోతున్నారని, ఒకవేళ వర్షం వచ్చి ధాన్యం తడిసిపోతే, ఆ నష్టానికి ప్రభుత్వం బాధ్యత వహిస్తుందా అని ఆయన ప్రశ్నించారు. మండల వ్యాప్తంగా ఉన్న అన్ని కొనుగోలు కేంద్రాలలోనూ ఇవే ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కాంగ్రెస్ సర్కార్ రైతులకు న్యాయం చేస్తామని చెప్పి, ఇప్పుడు వారిని కన్నీళ్ల పాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే లారీల సంఖ్యను పెంచి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేయాలని, రైతులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, సర్పంచ్ సంతోష్ యాదవ్ డిమాండ్ చేశారు. నిబంధనల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకుండా, తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి, రైతులకు చెల్లింపులు చేయాలని లేని పక్షంలో, రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# తడిసిన వరి మొక్కజొన్న ను తక్షణమే కొనుగోలు చేయాలి.. బీజేపీ డిమాండ్



**క్రైమ్ మిర్రర్ పాలేరు** నేలకొండపల్లి మండలంలో కురిసిన అకాల వర్షాలు రైతుల ఆశలపై భారీ దెబ్బ తీశాయి. కళ్ళాల్లో ఆరబోసిన మొక్కజొన్న, వరి ధాన్యం కుప్పలు వర్షానికి పూర్తిగా తడిసి పాడవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పంటను అమ్మకానికి సిద్ధం చేసిన సమయంలో ఇలా వర్షం పడటంతో రైతుల కష్టం వృథా అయ్యే పరిస్థితి నెలకొంది.ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చల్లా కిరణ్, మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నాయకులు పలు గ్రామాల్లో కళ్ళాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. తడిసిన ధాన్యాన్ని చూసి రైతులు వ్యక్తం చేసిన ఆవేదనను వారు ప్రత్యక్షంగా గమనించారు.నాయకులు మాట్లాడుతూ, ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో ఆలస్యం చేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. సకాలంలో కొనుగోలు చేసి ఉంటే రైతులు ఇంత నష్టపోయేవారు కాదన్నారు. కాటాలు వేసిన తర్వాత కూడా మొక్కజొన్నను తరలించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు.రాత్రింబవళ్లు కళ్ళాల వద్దే కాపలా కాస్తూ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వర్షంతో తడిసిన ధాన్యం నాణ్యత తగ్గిపోతుందనే భయం వారిని వెంటాడుతోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు ఆర్థికంగా కుదేలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని, కళ్ళాల నుండి పంటను యుద్ధ ప్రాతిపదికన తరలించాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందించాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు మల్లబోయిన గోవిందరావు, బాషా రామకృష్ణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పుట్టా సత్యనారాయణ, సీనియర్ నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, కొండా హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్.. కేసు నమోదు



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్)** ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు నూతనకల్ ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఎడవెల్లి గ్రామానికి చెందిన మన్నెం వంశీ తన ట్రాక్టర్ (TS-29-P-3046)తో ఎడవెల్లి శివారులోని పాలేరు వాగులో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుబడి చేసి కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగరాజు మాట్లాడుతూ ఇసుక అవసరమున్నవారు తప్పకుండా మన ఇసుక వాహనం ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని అనుమతి వచ్చాక బిక్కుమళ్ళ నుండి ఇసుక తరలించాలని అన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## శేరిలింగంపల్లి మండల తహశీల్దార్ కి ఖానామెట్ చెరువు కబ్జా పై సిపిఐ నేతల ఫిర్యాదు..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 7లో గల 6.05 ఎకరాల చెరువు స్థలాన్ని కూకట్ పల్లి సర్వే నెంబర్ల పేరుతో కబ్జా చేసి సెల్లార్ తొవ్వుతున్న ఎన్వీఎన్ కన్స్ట్రక్షన్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ నాయకులు శేరిలింగంపల్లి తహసీల్దార్ కి లిఖిత పూర్వకంగా పిర్యాదు చేశారు. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ ఈదులకుంట చెరువు కనుమరుగవుతుంది. ఇంకో నాలుగు ఐదు రోజులు ఆగితే చెరువు స్థలములో బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తాయి. ఇప్పటికే చెరువును ఎన్వీఎన్ అనే రియల్ ఎస్టేట్ సంస్థ ఆధీనంలోకి తీసుకొని, ఈదులకుంట చెరువు స్థలంలో షరవేగంగా సెల్లార్ తవ్వేస్తున్నారు. అందులో నిర్మాణాలు చేసేందుకు సన్నదమవుతున్నారు. గతంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఈ చెరువును సందర్శించి ఇది ఈదులకుంట చెరువేనని డిక్లేర్ చేశారు.
ఖానామెట్ సర్వేనెంబర్ 7లో ఉన్న 6 ఎకరాల 5 గుంటలు ఇది ప్రభుత్వ భూమి అని ఈదులకుంట చెరువుగ పేర్కొటు రెవెన్యూ అధికారులు రాతపూర్వకంగా వివరాలు ఇచ్చారు. హైడ్రా ఏర్పాటు తర్వాత మరోసారి కబ్జా నుండి కాపాడాలంటూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు ప్రజలు. దీనిపై స్పందించిన కమిషనర్ ఈదులకుంట చెరువును మూడు సార్లు స్వయంగా సందర్శించి రెవెన్యూ, ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులు చెరువు వద్దకే పిలిపించి హద్దులను నిర్ణయించాలని ఆదేశించారు. అప్పటికి చెరువు చుట్టూ ఉన్న ఫెన్సింగ్ ను పరిశీలించిన ఆయన తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
కానీ ఇప్పుడు పెద్ద పెద్ద జెసిబిలతో సెల్లార్ కొడుతూ చెరువును కనుమరుగు చేశారు. చెరువులు కాపాడాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు టి రామ కృష్ణ, శేరిలింగంపల్లి మండల కార్యదర్శి కె చందు యాదవ్, కె వెంకట స్వామి, కె కాశీ, బి నారాయణ, జెట్టి శ్రీనివాస్, రఘు లు తహసీల్దార్ కు విజ్ఞప్తి చేశారు.



## ప్రభుత్వ బడిలో చేర్పించండి... భవిష్యత్ మార్చుకోండి



**నేలకొండపల్లి క్రైమ్ మిర్రర్ పాలేరు** ప్రభుత్వ పాఠశాలలకు మీ పిల్లలను పంపించి వారి భవిష్యత్ ను మార్చుకోవాలని రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు సూచించారు. మండలం లోని రాయగూడెం లో సోమవారం బడిబాట కార్యక్రమం ను నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. చిన్నారుల కోలాటం, డీజే పాటలతో ప్రభుత్వం పాఠశాల కు అందిస్తున్న పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి పిల్లల్లను బడిలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రవేట్ కు దీటుగా బోధన ఇవ్వటంతో మంచి ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉన్నత స్థానాలకు చేరుకునే విధంగా ప్రతి ఒక్కరూ ప్రభుత్వ బడిలో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీ.నాగేశ్వం రావు, పంచాయతీ కార్యదర్శి సూచించారు. ఉన్నత స్థానాలకు చేరుకునే విధంగా ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ బడిలో చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీ. నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి హనుమంతరావు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఉషా శ్రీ.. అంగన్వాడీ టీచర్లు, విజయలక్ష్మి, సుజాత, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలని రోడ్డుపై రాస్తారోకో



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** రామన్నపేటమార్కెట్లలో ధాన్యం పోసి నెల రోజులు దాటిన ధాన్యం కొనుగోలు చేయట్లేదని రామన్నపేట ఎమ్మార్వో ఆఫీస్ వద్ద హైవేపై పెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో నిర్వహించారు. రైతులు ధర్నా చేస్తున్న క్రమంలో పోలీసులకు రైతులకు వాగ్వాదం చోటుచేసుకుంది రామన్నపేట ఎమ్మార్వో వచ్చి భరోసా ఇవ్వకపోవడంతో రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.రైతులు మాట్లాడుతూ మార్కెట్లలో ధాన్యం పోసి నెల రోజులు గడుస్తున్న కొనకపోవడంతో వర్షాలతో ధాన్యం తడుస్తున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడం సిగ్గుచేటు అన్నారు. ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, అమాలి వాళ్లను లారీలను పెద్ద మొత్తంలో అందుబాటులో ఉంచాలని రైస్ మిల్లుల దోపిడిని అరికట్టాలి క్వింటాలుకు ఐదారు కేజీలు కట్ చేస్తున్న రైస్ మిల్లులను సీజ్ చేయాలని,కాంట వేసిన 24 గంటల్లో రైతులకు డబ్బులు వేయాలని,అవినీతికి పాల్పడుతున్న అధికారులను తీసివేయాలని ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పి రైతులను అరిగోసలు పెడుతుంది అధికారంలోకి రాగానే రైతు డిక్లరేషన్ ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పి దాన్ని ఊసే లేదు రైతు బంధుకు మంగళం పలికి,రైతు కూలీల మాటే లేదు, రైతే రాజు చేస్తామని చెప్పి రైతులపైనే రాజకీయం చేస్తున్న ఈ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్తాం అన్నారు. కనుక వెంటనే ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలి ఎలాంటి కటింగ్ లేకుండా చూడాలి 24 గంటల్లో రైతుల అకౌంట్లో డబ్బులు పడేలా చేయాలని రైతులన్నారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్,పిట్ట కృష్ణారెడ్డి ముద్రబోయిన శ్రీశైలం, గుండాల మల్లేష్, భూర్ర సైదులు, కొమ్మనబోయిన ఆదినారాయణ,పిట్ట చలపతి రెడ్డి,నడిగోటి మారయ్య,తరాల నరసింహ,పెట్టా నరసింహారెడ్డి,సాగర్ల శ్రీశైలం,కన్నబోయిన శేఖర్,చింతకాయల నరేష్,నరేందర్ రెడ్డి, వేముల లింగస్వామి, వేముల వెంకన్న, గుండు రమేష్, కన్నెబోయిన వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయ డంకా మోగించడంతో బీజేపీ నాయకుల సంబరాలు







### తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** మూడు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ డంకా మోగించిందని తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అత్తాపూర్ సర్కిల్ కాటేదాన్ బీజేపీ కార్యాలయం వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు గోదా పాండుయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పుదుచ్చేరి, అస్సాం, పశ్చిమ బెంగాల్ మూడు రాష్ట్రాల్లో ఘన విజయం సాధించి విజయ డంకా మోగించిందన్నారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్సహం పెరిగిందన్నారు. ఇదే స్థాయిలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో సైతం కాషాయ జెండా ఎగరవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రావుల భాస్కర్, సంతోష్‌గౌడ్, నవారు మురళీధర్రెడ్డి, నర్సిరెడ్డి, రమణగుప్తా, బుచ్చిరెడ్డి, ఎల్‌విరెడ్డి, పృధ్వీరాజ్, తలారి చిన్న, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్, బొమ్మ రాజు నర్సింహ్మా, మధుసూధన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, సురేష్‌యాదవ్, రాజ్‌కుమార్, రామారావు, శేఖర్, కొవ్వాకుల బాబురావు, అడికే శివ, శేఖర్, అంజమ్మ, భారతి, భూషణ్, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్

# పశ్చిమబెంగాల్,అస్సాం పుదుచ్చేరి రాష్ట్రాలలో బిజెపి పార్టీ విజయం



## యూరియా వాడకం తగ్గించాలి: వ్యవసాయ శాస్త్రవేత్త డా. శాంతి

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 04:** మండల పరిధిలోని చింతల చెరువు రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్త డా. శాంతి మాట్లాడుతూ రైతులు ప్రతి పొలంలో పంట మార్పిడి విధానం అనుసరించాలని సూచించారు. యూరియా వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువులను వినియోగిస్తే భూమి ఉరుతనం పెరిగి అధిక దిగుబడులు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి సంవత్సరం మట్టి నమూనాలను సేకరించి పరీక్షలు చేయించడం ద్వారా సరైన ఎరువుల వినియోగం సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డా. ఏ. గీత, గుండ్లమాచునూర్ సర్పంచ్ బేగరి శ్రీహరి, ఉప సర్పంచ్ గునుకుంట్ల శంకర్, చింతల చెరువు సర్పంచ్ మమత, ఉపసర్పంచ్ అంబటి భాస్కర్, కొత్తగూడెం సర్పంచ్ మమత, నాగారం సర్పంచ్ వరాల వీరేశం, షర్కాన్ పల్లి సర్పంచ్ మన్నే లక్ష్మి, పిఏసిఎస్ డైరెక్టర్ అంబటి యాదయ్య, ఏఈఓ మనిషా మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి బస్ డిపోలో ఎర్ర జెండా ఎగిరింది...ఆర్టీసీ కార్మికుల గర్జన

**కార్మిక హక్కుల కోసం ఐక్యతే మార్గం**

**ఎస్‌డబ్ల్యూఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి. రవీందర్ రెడ్డి**



**బాలానగర్, మే 04 (క్రైమ్ మిర్రర్) :**కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కూకట్‌పల్లి బస్ డిపోలో సోమవారం కార్మికుల ఐక్యతకు ప్రతీకగా మారింది. మే డే సందర్భాన్ని పురస్కరించుకుని ఆర్టీసీ కార్మికులు స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం) జెండాను ఘనంగా ఆవిష్కరించారు. కార్మిక హక్కుల కోసం పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం ఉత్సాహ భరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల జీవితాలతో ఆటలాడ కూడదని తీవ్రంగా హెచ్చరించారు. కాంట్రాక్ట్ విధానాల పేరుతో ఆర్టీసీ సంస్థలను బలహీనపరచే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. మే డే ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ “8 గంటల పని హక్కు కోసం పుట్టిన ఎర్ర జెండాను ఎప్పటికీ తగ్గనివ్వమని, 2, 14, 16 గంటల పని విధానాలను కార్మిక లోకం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని స్పష్టం చేశారు. కార్మికుల ఐక్యతే వారి బలమని, హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, ఎస్‌డబ్ల్యూఎస్ రాష్ట్ర నాయకులు ప్రకాష్, కార్మిక నాయకుడు పి. శ్రీను సహా అనేక మంది ఆర్టీసీ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## సంస్థాన్ బిజెపి శ్రేణులు సంబరాలు

**బిజెపి పార్టీమండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్**

**సంస్థాన్ నారాయణపురం, మే 04(క్రైమ్ మిర్రర్):ఐ**సోమవారం వెలువడిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ నాయకత్వంలో పశ్చిమబెంగాల్,అస్సాం పుదుచ్చేరి రాష్ట్రాలలో విజయం సాధించిన సందర్భంగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి విజయోత్సవ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సుర్విరాజు గౌడ్ మాట్లాడుతూ.. దేశ ప్రజలు అభివృద్ధి,పారదర్శక పాలన, జాతీయతకు మద్దతునిస్తూ భారతీయ జనతా పార్టీకి ఘన విజయం అందించారని నరేంద్ర మోడీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసమే ఈ ఘనవిజయమని అన్నారు, ఇదే ఉత్సాహంతో తెలంగాణలో కూడా అధికారాన్ని చేపట్టడం కోసం ఈ నెల 10వ తారీఖున సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరిగే “జనాగ్రహ” భారీ బహిరంగ సభలో నరేంద్ర మోడీ పాల్గొని తెలంగాణ రాష్ట్రంలో సుమారు 7500 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకోవడానికి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో చిమిర్యాల గ్రామ సర్పంచ్ ఉప్పల రమేష్ గౌడ్, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి జిల్లా నాయకులు వంగరి రఘు, నందగిరి జగత్ కుమార్, సూరపల్లి శివాజీ మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు వెంకటేష్, కొజ్జా ఉప సర్పంచ్ మండల ఉపాధ్యక్షుడు వెలిజాల శీను, మండల ఉపాధ్యక్షులు కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్ గొల్లూరు యాదగిరి,బీజేవైఎం మండల అధ్యక్షులు ఉష్కాగుల గిరిబాబు గౌడ్,గుండె మల్లేష్ యాదవ్,వార్డు సభ్యులు వంటల సువర్ణగణేష్ యాదవ్,సింగం బిక్షపతి, గూడూరు ఇంద్రసేనారెడ్డి,సంగిశెట్టి లక్ష్మీనారాయణ, బోడ అనిల్, కట్కూరి శ్రీకాంత్ గౌడ్, పాలకుర్ల లింగస్వామి గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు,బూత్ అధ్యక్ష,కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ ను మర్యాదపూర్వక కలిసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, మే 04 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నూతన జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్ ను టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి సింగ్ ను రమేష్ అభినందనలు తెలియజేశారు. మయాంక్ నేతృత్వంలో కూకట్ పల్లి జోన్ సమస్యల పరిష్కారంలో ముందుంటుందన్న ఆశాభావాన్ని ఈ సందర్భంగా రమేష్ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తూము వేణు, గాలి బాలాజీ, కొప్పిశెట్టి దినేష్, తూము సంతోష్, లక్ష్మయ్య, నారాయణ, రంగమోహన్ సాయితులసి తదితరులు పాల్గొన్నారు.



## పశ్చిమ బెంగాల్ లో బిజెపి ఘన విజయం... జీహెచ్ఎంసీ ఎన్నికలే తరువాయి

### బీజేపీ సీనియర్ నేత కంచి మహేందర్ ధీమా

**బాలానగర్, మే 04 (క్రైమ్ మిర్రర్) :**పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ సాధించిన విజయాన్ని చారిత్రాత్మక మలుపుగా అభివర్ణిస్తూ, పార్టీ సీనియర్ నాయకుడు కంచి మహేందర్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. “బెంగాల్‌లో సాధించిన విజయంతో దేశ రాజకీయ దిశ మారింది. అదే జోష్‌తో ఇప్పుడు మా లక్ష్యంగా జీహెచ్‌ఎంసీ ఎన్నికలని స్పష్టం చేశారు. ఫతేనగర్ డివిజన్‌లో ఆయన ఆధ్వర్యంలో జరిగిన సంబరాలు ఉత్సాహంగా సాగాయి. పార్టీ కార్యకర్తలు భారీగా చేరుకుని క్రాకర్స్ కాల్చుతూ, ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కంచి మహేందర్ మాట్లాడుతూ, “బెంగాల్‌లో చూపించిన ప్రజా మద్దతు జిహెచ్ఎంసి లోనూ పునరావృత మవుతుంది. ఫతేనగర్ డివిజన్ సహా మొత్తం హైదరాబాద్‌లో బీజేపీ విజయం ఖాయం” అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానీష్, రమేష్, గుప్తా, ఉష, దినేష్, చింటూ, మహాలక్ష్మి, గోపాల్, దశరత్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సంబరాల మధ్య కాషాయ శక్తి మరింత బలపడుతోందని నాయకులు పేర్కొన్నారు.



# మంచిర్యాలలో భారీ చోరీ గుట్టురట్టు: ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

## రూ.7.8 లక్షల బంగారం, కిలో వెండి స్వాధీనం

**మంచిర్యాల, మే4 (క్రైమ్ మిర్రర్)** పట్టణంలో సంచలనం రేపిన భారీ చోరీ కేసును పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు 311 గ్రాముల బంగారం, ఒక కిలో వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు డీసీపీ ఎగ్గడి భాస్కర్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ ఆర్.ప్రకాశ్, సీఐలతో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు.అరెస్టైన వారు మహారాష్ట్రలోని చంద్రపూర్‌కు చెందిన అన్నదమ్ములు ఆశిష్ శ్రీనివాస్ రెడ్డిమల్ల (26), రెడ్డిమల్ల ఆకాష్ (28)గా గుర్తించారు.వీరిద్దరిపై చంద్రపూర్,నాగపూర్ ప్రాంతాల్లో 12కు పైగా కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.గౌతమేశ్వర కాలనీకి చెందిన రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి ముదం నాగయ్య ఈ నెల 22న స్వగ్రామానికి వెళ్లి, 23న తిరిగి రాగానే ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలోని నగదు,బంగారం,వెండి వస్తువులు అపహరించబడినట్లు గుర్తించారు.దీంతో ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసిన పోలీసులు డీసీపీ,ఏసీపీ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.సీసీటీవీ ఫుటేజ్,క్లూస్ టీమ్,సీసీఎస్ సాంకేతిక సహకారంతో దర్యాప్తు చేపట్టి మంచిర్యాల బస్‌స్టాండ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు.దొంగిలించిన బంగారంలో 67 గ్రాములను చంద్రపూర్‌లోని ఫైనాన్స్ సంస్థలో తాకట్టు పెట్టి రూ.6.76 లక్షలు పొందినట్లు, అలాగే దొంగిలించిన రూ.1.50 లక్షల



నగదుతో కలిసి మొత్తం సొమ్మును జల్సాలు, బెట్టింగ్‌లకు ఖర్చు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.మూడు నల్లపూసల హారాలు, నెక్లెస్‌లు,20 ఉంగరాలు, చైన్లు,బ్రేస్‌లెట్, 48 గ్రాముల బంగారు బిస్కెట్ తదితరాలతో కలిపి మొత్తం 311 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. అలాగే హారతి ప్లేట్, పంచపాత్రలు,గిన్నెలు, శంఖం వంటి పూజా సామగ్రితో కలిపి సుమారు కిలో వెండి వస్తువులను రికవరీ చేశారు.వేసవి సెలవుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీసీపీ సూచించారు.ఊర్లకు వెళ్లే సమయంలో విలువైన నగలు,నగదును ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవాలని,తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు. కేసును వేగంగా ఛేదించిన పోలీస్ బృందాన్ని ఆయన అభినందించారు.



## కుత్బుల్లాపూర్‌లో మహిళా కాంగ్రెస్ పోస్ట్‌కార్డ్ సంతకాల సేకరణ

**కుత్బుల్లాపూర్, మే 02 (క్రైమ్ మిర్రర్) :** జాతీయ అధ్యక్షురాలు అల్కాలాంబ ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షురాలు స్వర్ణమ్మ సూచనలతో మేడ్చల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పోస్ట్ కార్డులపై సంతకాల సేకరణ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఏ బ్లాక్ అధ్యక్షురాలు రేణుక రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ నాయకులు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే లక్ష్యంతో పెద్ద ఎత్తున సంతకాల సేకరణ చేపట్టారు. స్థానిక మహిళలు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని తమ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాజాల రమ్య, ఏ బ్లాక్ ఉపాధ్యక్షురాలు అశ్విని, కార్యదర్శులు లతా, లలితమ్మ, మాధవి రెడ్డి, సహాయ కార్యదర్శి జాజాల అర్చన, డివిజన్ అధ్యక్షురాలు సుజాత యాదవ్, వారి కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మట్టి పరీక్షలు చేయించుకోవాలి

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నూతనకల్ క్లస్టర్ లోని చిల్పకుంట్ల, నూతనకల్ మరియు ఎర్రపహాడ్ గ్రామాల రైతులకు నూతనకల్ రైతువేదిక నందు రైతు వారోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. జరిగింది ఈ కార్యక్రమంలో ఎఈవో జానయ్య మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యం మరియు నాణ్యమైన విత్తనము ఎంపిక చేసుకోవాలి. యూరియా వాడకము తగ్గించడం ఉద్యానవన పంటల సాగు ను ప్రోత్సహించడం యొక్క ముఖ్య ఉద్దేశ్యము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతనకల్ సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, చిల్పకుంట్ల సర్పంచ్ అంజపెల్లి నర్సమ్మ నూతనకల్ గ్రామ ఉపసర్పంచ్ నాగం సరిత



రైతులు యాస ముత్తారెడ్డి ,మందడి భూపాల్ రెడ్డి కూసు బాలకృష్ణ , దాసరి సౌమయ్య , మున్న అశోక్ ,దగ్గుల మల్లయ్య ,సంపత్ , వెంకటరెడ్డి లింగారెడ్డి సరిత, శీను జ్యోతి శ్రీలత ఇతర రైతులు పాల్గొన్నారు.

## ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి మూడు ఫిర్యాదులు



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజావాణి కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో మూడు ధరఖాస్తులు అందినట్లు తెలిపారు. రెవెన్యూ, మున్సిపల్, హౌసింగ్‌కి సంబంధించి మూడు ఫిర్యాదులు అందాయని వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందన్నారు. త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించినట్లు తెలిపారు.

## మోటార్‌సైకిల్ దొంగల ముఠా అరెస్ట్

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 4:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మోటార్‌సైకిళ్ల దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను మిర్యాలగూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 7 మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు.స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొంతకాలంగా బైక్ చోరీలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు నిఘా పెంచారు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి మరో బైక్‌ను దొంగిలించి తీసుకెళ్తుండగా విద్యానగర్ వద్ద పయ్యావుల సాయి సిద్ధు, మోదుగు సిద్ధు, తమ్మిశెట్టి లోకేష్‌లను పట్టుకున్నారు.విచారణలో నిందితులు కోళ్ల దొంగతనం, స్క్రాప్ దొంగతనం, బైక్ చోరీలు చేస్తూ వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణరావు, ఎస్సై ఎ. సైదిరెడ్డి ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకున్నట్లు డీఎస్పీ వెల్లడించారు.అరెస్టు చేసిన ముగ్గురిని కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపారు. చిన్న వయసులోనే దొంగతనాలకు పాల్పడి జువెనైల్ హోంకు పంపించినా, వారి ప్రవర్తనలో మార్పు రాలేదని పోలీసులు పేర్కొన్నారు.



## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి జన్మదిన వేడుకల సందడి



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, మే 4: మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్‌ఆర్) జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఉదయం నుంచే సందడిగా మారింది. నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భారీగా తరలివచ్చి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పూలమాలలు, బొకేలు అందజేస్తూ కేకులు కట్ చేయించి అభినందనలు తెలియజేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు శుభాకాంక్షల పరంపర కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సమర్థవంతమైన నాయకత్వంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని కొనియాడారు. స్థిరత్వం, సమన్వయం, సహకారం, దృఢ నాయకత్వంతో అన్ని వర్గాల ప్రజలను ఒకటిగా తీసుకెళ్తూ ప్రజా రాజకీయాలకు కొత్త దిశను చూపుతున్నారని పేర్కొన్నారు.ప్రతి నిర్ణయంలో ప్రజాహితం ప్రతిబింబిస్తోందని, ఆయన మార్గదర్శకత్వం తమకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. భవిష్యత్తులోనూ దీర్ఘాయుష్షు, ఆరోగ్యంతో మరింత ఉన్నత స్థానాలను అధిరోహిస్తూ ప్రజలకు విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరివేసుకుని జేసీబీ డ్రైవర్ ఆత్మహత్య



**బాలానగర్, మే 04 (క్రైమ్ మిర్రర్) :** భార్యాభర్తల మధ్య కొనసాగుతున్న కుటుంబ కలహాలు ఒక వ్యక్తి ప్రాణాలు తీసిన దుర్ఘటనగా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాలానగర్ సీఐ టి. నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం కర్నూల్ జిల్లా గగలపల్లి గ్రామానికి చెందిన ఎన్. అశోక్ గౌడ్ (34) వృత్తిరీత్యా జేసీబీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. జీవనోపాధి కోసం సుమారు నెల రోజుల క్రితం కుటుంబంతో కలిసి ఫిరోజ్ గూడకు వలస వచ్చాడు. అతనికి భార్యతో పాటు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఈమేరకు ఇటీవల ఇరువురికి ఈ మధ్య కాలంలో దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు తెలిసింది. ఈ కుటుంబ కలహాల వల్ల అశోక్ గౌడ్ తీవ్ర మానసిక ఒత్తిడికి గురైనట్లు స్థానికంగా సమాచారం. సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న బాలానగర్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. కుటుంబ కలహాలు ఎంతటి ప్రమాదానికి దారితీస్తాయో ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తోంది. కుటుంబ సభ్యులు సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం మంచిదని సూచించారు.



## శానిటేషన్ పై సమీక్ష సమావేశం

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) జిహెచ్ఎంసి శంషాబాద్ జోన్, బడంగ్‌పేట్ సర్కిల్-16 డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య అధ్యక్షతన శానిటేషన్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రధాన రహదారులలో పరిశుభ్రత నిర్వహణ, చెత్త సేకరణ వ్యవస్థను క్రమబద్ధీకరించడం, ప్రతి వాణిజ్య దుకాణానికి డస్ట్‌బిన్ ఏర్పాటు, ఎస్సేటి వాహనాల ద్వారా క్రమం తప్పని చెత్త సేకరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించబడింది. డిప్యూటీ కమిషనర్ అన్ని సూపర్వైజర్లకు ఉదయం 5:00 గంటల నుంచి విధుల్లో హాజరవుతూ, 7:00 గంటల లోపు చెత్తను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రధాన రహదారులపై స్వీపింగ్ పనులను నిరంతరం పర్యవేక్షించాలని, శానిటేషన్ ప్రమాణాలు ఖచ్చితంగా పాటించబడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, ఎటువంటి నిర్లక్ష్యం లేదా అమలు లోపం సహించబడదని డిప్యూటీ కమిషనర్ హెచ్చరించారు. ఈ సమావేశం ద్వారా నగర పరిశుభ్రతను మరింత మెరుగుపరచడానికి అధికారులు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఏ.ఈ గంగాప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రాము, సూపర్వైజర్లు పాల్గొన్నారు

## రాజేంద్రనగర్‌లో బీజేపీ నాయకుల సంబరాలు



**గండిపేట(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ ఎదురు లేని శక్తిగా ముందుకుసాగుతుందని గోల్కొండ ఇన్‌చార్జ్ వై.శ్రీధర్ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్‌ముదిరాజ్ అధ్యక్షతన బీజేపీ విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. దేశంలో ఐదు రాష్ట్రాలలో జరిగిన ఎలక్షన్‌లో మూడు రాష్ట్రాలు వెస్ట్ బెంగాల, అస్సాం, పుదీచ్చరి రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం జరిగిందన్నారు. దీంతో రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ ఇంచార్జ్ వై.శ్రీధర్, జిల్లా కార్యదర్శి మల్లేష్‌యాదవ్, సోల్కర్‌రెడ్డి, హరికిషన్‌జి, కోరని క్రాంతి, పి.రవీందర్, వేముల మల్లేష్, బాబురావు, బాలకృష్ణ, యాదగిరి, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్‌చారి, సరితరెడ్డి, కవిత, యాదయ్య, విజయ్ యాదవ్, వేణుగోపాల్, శివ, జంగయ్య, షేక్ బాషా పాల్గొన్నారు.

## పీఏసీఎస్ చైర్మన్ గా భాద్యతలు స్వీకరించిన నాగం జయసుధ సుధాకర్ రెడ్డి

**నూతనకల్ క్రైమ్ మిర్రర్** పిఏసిఎస్ చైర్ పర్సన్ గా మండల కేంద్రానికి చెందిన నాగం జయసుధ సుధాకర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర హైకోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చినందున తిరిగి పిఏసిఎస్ పాలకవర్గం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి కి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



# పశువుల అక్రమ రవాణా నిరోధానికి కఠిన చర్యలు

### శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ లేదు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లాలో పశువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు, పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు. అక్రమంగా పశువులను తరలించే వ్యక్తులపై, చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. సోమవారం నల్లగొండ, దేవరకొండ, మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో ఎస్పీ పవార్ ఆదేశాల మేరకు, బజరంగ్ దళ్, గోసంరక్షణ సమితి, బీజేపీ యువమోర్చా సభ్యులకు పశువుల అక్రమ రవాణా నిరోధంపై అవగాహన, చట్టపరమైన నిబంధనలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోలీస్ శాఖ చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి, రాత్రింబవళ్లు వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహిస్తూ, అనుమానాస్పద వాహనాలపై నిఘా ఉంచుతున్నామని చెప్పారు. పశువులను అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, ఇది మూగజీవాల పట్ల క్రూరత్వానికి దారితీస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం, పశువులను రవాణా చేయాల్సిన నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ప్రివెన్షన్ అఫ్ క్రల్టీ శీ అనిమల్స్ యాక్ట్, కౌ స్లాటర్ యాక్ట్, భారతీయ న్యాయ సంహిత చట్టాల కింద కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలను, ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వ్యక్తులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే అసాంఘిక శక్తులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడానికీ వెనుకాడమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, వాస్తవాలు నిర్ధారించకుండా పంచుకోవద్దని ప్రజలకు సూచించారు. ఎవరైనా పశువుల అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే, డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. జిల్లాలో ప్రజలందరూ ప్రశాంతంగా జీవించేలా, సామాజిక సామరస్యాన్ని కాపాడేలా, మూగజీవాల రక్షణకు నల్లగొండ పోలీసులు నిరంతరం కట్టుబడి పనిచేస్తూన్నారని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ శివరాం రెడ్డి, దేవరకొండ డిఎస్పీ శ్రీనివాస్ రావు, టూ టౌన్ సీఐ రాఘవరావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు సైదులు, సైదాబాబు, కార్పొరేటర్ వంగూరి నవ్య రాఖీ, గోసంరక్షణ సమితి సభ్యులు, బజరంగ్ దళ సభ్యులు, బిజెవైఏం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సైతం బీజేపీ జెండాను ఎగరవేస్తాం

**నారాయణపేట జిల్లా ఇన్‌చార్జీ బొక్క బాల్‌రెడ్డి**



**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్రంలో సైతం భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరవేస్తామని నారాయణపేట జిల్లా ఇన్‌చార్జీ బొక్క బాల్‌రెడ్డి అన్నారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సాధించిన అద్భుత విజయాలను పురస్కరించుకోని ఉప్పర్‌పల్లి బీజేపీ కార్యాలయం వద్ద సంబరాలు మిన్నంటాయి. బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా బాణాసంచా కాల్చి, ఒకరికొక్కరు మిఠాయిలు తినిపించుకుంటూ సంతోషాన్ని పంచుకున్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ, దేశ భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్న హోం మంత్రి అమిత్‌షాకి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం దేశవ్యాప్తంగా బీజేపీపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని, ఇదే ఉత్సాహంతో రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా కాషాయ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సులిగే విట్టల్, పెద్ద బొక్క బాల్‌రెడ్డి, గోనె మోహన్‌రెడ్డి, గోనె శ్రీకాంత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, డివిజన్ ప్రధాన కార్యదర్శి పవన్, పలుగుచెరువు నరేందర్, లింగాల రాకేష్, కరుణాకర్‌గౌడ్, ఆదిరాల కిరణ్, విశాల్, సాయి, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రాష్ట్రాల ప్రజలు బీజేపీ వైపే ఉన్నారు

**- కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్,**

**రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్‌ముదిరాజ్**



**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలు బీజేపీకి పట్టం కడుతూ అధికారంలోకి తీసుకురావడం ఎంతో సంతోషించదగ్గ విషయమని కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్‌ముదిరాజ్ అన్నారు. బీజేపీ విజయం సాధించడంతో సోమవారం కిస్మత్‌పూర్ లో బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గత పదేళ్లలో బెంగాల్‌లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. టీఎంసీ ప్రభుత్వంలోని అవ్యవస్థ, గుండాగిరి, అవినీతి చర్యలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగిందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ లక్ష్యంతో బీజేపీ అధికారంలోకి రావడం ప్రజలకు ఆశాజనక పరిణామంగా మారిందన్నారు. ముఖ్యంగా కోల్ బెల్ట్ ప్రాంతాల్లో బీజేపీకి వచ్చిన మద్దతు, టీఎంసీ పాలనపై పర్జలు ఇచ్చిన గట్టి సమాధానంగా భావించవచ్చునన్నారు. అక్రమ కోల్ మైనింగ్ వంటి అంశాలపై వచ్చిన ఆరోపణలు కూడా ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిస్మత్‌పూర్ ఎస్సీ బస్తీలో కమ్యూనిటీహాల్ స్థలంలో కొత్త భవనం నిర్మించాలి

**గ్రామ అధ్యక్షులు కమ్మెట అంతయ్య, అడ్వైజర్ మద్దూరి భగవాన్‌దాస్**




**గండిపేట(క్రైం మిర్రర్):** కిస్మత్‌పూర్ ఎస్సీ బస్తీలోని కమ్యూనిటీహాల్ స్థలంలో కొత్త భవనం నిర్మించాలని గ్రామ అధ్యక్షులు కమ్మెట అంతయ్య, అడ్వైజర్ మద్దూరి భగవాన్‌దాస్‌లు కోరారు. ఈ మేరకు సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ సురేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. నూతన భవనం నిర్మాణం కోసం ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. డిప్యూటీ కమిష నర్‌ని కలిసిన వారిలో మహనీయుల జయంతుల వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్‌దాస్, మాజీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యంలు పాల్గొన్నారు.